

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 10 జూలై 2025 పేజీలు 9


# కార్మికులకు గుర్తింపు లేకపోవడం దురదృష్టకరం

▶▶ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హయాంలో కార్మికుల బాధలు గుర్తించండి ▶▶ దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 09): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ హయాంలో వేతనాల గురించి రోడ్ పైకి వచ్చిన కార్మికులు దురదృష్టకరమని, దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు పూర్తి మద్దతు తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతుగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమెతో మెప్మా సిబ్బంది మాట్లాడారు..గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మా వేతనాల్లో కొంత మెరుగుదల ఉండేది కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో మాకు ఎలాంటి గుర్తింపు లేదని మమ్మల్ని అన్ని రకాల పనులు చేయించుకుంటూ ఎటువంటి అదనపు వేతనం ఇవ్వకుండా గతంలో ఇచ్చిన వేతనాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ప్రధానంగా చేసిన డిమాండ్లలో కేంద్ర, ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని కార్మికులందరూ డిమాండ్ చేశారు. వివిధ శాఖల కార్మికులు, రైతుల వ్యవసాయ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించాలని, ఆర్పీలకు జీవో 60 ప్రకారం ఇవ్వాలని, రద్దయిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు. ఈ సమస్యలన్నిటికీ శాసనసభ్యురాలు గమనించి న్యాయమైన డిమాండ్లకు, పూర్తిగా తన మద్దతు తెలియజేస్తున్నానని రాబోయే అసెంబ్లీ సమావేశాలలో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాని తప్పకుండా ప్రశ్నిస్తానని మీకు న్యాయం జరిగే వరకూ మీ పక్షాన నిలబడి పోరాడతారని భరోసా ఇచ్చారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్యాలయం ముందు బాలాపూర్ మండల సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సమ్మె కు మద్దతు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమ్మెలో బి ఎం సి, ఎం ఎం సి మున్సిపల్ కార్పొరేషన్ల సిబ్బంది మెప్మా ఉద్యోగులు, ఆర్పీలు, ఐ ఎన్ టి సి యు నాయకులు, కార్మికులు, ఏ ఐ టీ యూ సీ నాయకులు, కార్మికులు, హెచ్ఎంఎస్ నాయకులు, కార్మికులు, సిఐటియు నాయకులు, కార్మికులు, బి ఆర్ టి యు నాయకులు కార్మికులు, ఏ ఐ యు. టి యు సి నాయకులు కార్మికులు, ఎన్ టి టి సి నాయకులు కార్మికులు, ఎఫ్ టి యు నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## 6 నెలల గర్భిణికి అబార్షన్...

▶▶ విజేత హాస్పిటల్‌లో ఘటన
▶▶ ఆందోళన చేపట్టిన బాధిత బంధువులు
▶▶ చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



పరిగి. మేజర్ న్యూస్ (జులై 09) పరిగి పట్టణంలోని విజేత ఆసుపత్రిలో అక్రమంగా అబార్షన్ చేశారంటూ బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే పరిగి మండలం కాళాపూర్ తాండాకు చెందిన నేనావత్ నందిని అనే గర్భిణికి

మిగతా 3లో



అబార్షన్‌లో మృతి చెందిన కవల పిల్లలు.




### నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణానికి

# రూ. 189.00 కోట్లు మంజూరు

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (జూలై0 9): కల్వకుర్తి నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, అదనపు రోడ్ల నిర్మాణం కోసం రవాణా, రోడ్ల భవనాల విభాగం చీఫ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు ఎం డి ఆర్ ప్లాన్ కింద 2024 - 2025 ఆర్థిక సంవత్సరానికి అదనపు బడ్జెట్ లో ఆరు రోడ్లకు గాను రూ. 189 కోట్లు మంజూరు అయ్యాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి ,మాదారం కడ్తాల్, రహదారి తో పాటు కల్వకుర్తి పట్టణంలో రెండు లైన్ల నుండి నాలుగు లైన్ల రోడ్డు వెడల్పు కోసం రూ. 30 కోట్లు మంజూరయ్యాయనీ అన్నారు. వెల్దండ నుండి ,సిర్సనగండ్ల సింగల్ రోడ్డు నుంచి డబుల్ రోడ్డు కోసం రూ, 40 కోట్లు మంజూరయ్యాయి అన్నారు. జూపల్లి నుండి వంగూరు గేట్ వరకు నిర్మించే రోడ్డు నిర్మాణానికి రూ,9 కోట్లు, రంగారెడ్డి జిల్లా కోనాపూర్ నుండి, మాడుగుల రహదారి కి సింగల్ రోడ్డు నుండి డబల్ రోడ్డు వెడల్పు కోసం రూ, 45 కోట్లు మంజూరయ్యాయనీ తెలిపారు. దేవరకొండ ,మాడుగుల రహదారికి వెడల్పు చేయడం కోసం రూ, 30 కోట్లు మంజూరయ్యాయి. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మాదారం ,కడ్తాల్ వరకు విస్తరించేందుకు రూ, 35 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని కల్వకుర్తి ఎమ్మెల్యే తెలిపారు. త్వరితగతిన రోడ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు నియోజవర్గంలో రోడ్ల నిర్మాణం చేపట్టి గ్రామాల రూపురేఖలు మారుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


CHERLAPALLY INDUSTRIES ASSOCOATION



చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్యానల్ 5 లో ఏకగ్రీవంగా ఎన్నికైన
చెవ్వ విజయ్ చందర్ గారికి
శుభాకంక్షలు

With Best Complements from :
VIJAY ENTERPRISES
Bhilwara-Rajasthan.
SUPER FORGINGS
&
GAYATHRI MINING EQUIPMENTS
IDA, Phase 2, Cherlapally, Hyderabad.



CH. VIJAY CHANDER
Proprietor of Gayathri Mining Equipment's

Address: Plot No. 1/B, Block No. 2, CF Area, Phase 5, IDA Cherlapally

# హిందువులంతా ఏకం కావాలి... కొలన్ శంకర్ రెడ్డి

★రోహింగ్యాలకు శ్వేత పత్రం ఇచ్చి పంపియాలి

★కాంగ్రెస్,బిఆర్ఎస్ హయాంలో రోహింగ్యాల వలస వచ్చారు

★ దేశం, తెలంగాణ రాష్ట్రం నుండి రోహింగ్యాలను పంపియాలని బిజెపి డిమాండ్



బాలాపూరు మేజర్ న్యూస్(జులై 09): బిజెపి సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి రోహింగ్యాలకు శ్వేత పత్రం ఇచ్చి వారినీ పంపియాలని సీఎం రేవంత్ సర్కార్ కు డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో హిందువులపై జరుగుతున్న హత్యలు ముమ్మాటికి వలసగా వచ్చిన రోహింగ్యాలు అని తెలిపారు. ఈ మధ్యకాలంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని శంకర్ రెడ్డి అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ హయాంలో వలసగా రావటానికి శరణార్థితో దేశానికి రాష్ట్రానికి రావడం జరిగింది. అధినేతల ద్వారా రోహింగ్యాలు ఏ విధమైన ఒప్పందాలు షరతులు పెట్టి వచ్చారు. అదేవిధంగా కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా కు నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ ద్వారా రోహింగ్యాలను వారి దేశాలకు రాష్ట్రాలకు పంపియాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రోహింగ్యాలపై తన పోరాటం ఆగదని, నియోజకవర్గ హిందువులంతా ఏకతాటిపైకి రావాలని ముక్తకంఠంతో ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వారిని దేశం నుండి రాష్ట్రం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం పంపించే బాధ్యత తీసుకోవాలని హెచ్చరించారు. మాధ్యమాలలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై వరుసగా కథనాలు వస్తున్న నేటి రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. బాలాపూర్ పరిధిలో హత్య చేసిన కొంతమంది రోహింగ్యాలను బిజెపి నేతలు గుర్తించి పోలీసులకు అప్పగించి, కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నగదుతో ఇంట్లో నుండి వెళ్లిపోయిన మహిళ



గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 09)నగదు తో ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయిన మహిళ ఆచూకీ కనుక్కోవాలని భర్త నార్సింగ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం నాడు 12:15 గంటలకు కురుమయ్య తన భార్య భారతి, వయస్సు: 30 సంవత్సరాలు, లేబర్ పనిచేస్తుందని తెలిపారు. 08.05.2025 12:15 గంటలకు కురుమయ్య నుండి తన భార్య కనిపించడం లేదని ఫిర్యాదు అందిందని వెల్లడించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలోని ఇంటి నుండి ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇంట్లో నుండి వెళ్లిపోయిందని పేర్కొన్నాడు. అతను ఈవ్‌లో పనిచేస్తుంటానని. పని నుండి తిరిగి ఇంటికి వచ్చినప్పుడు కొమరయ్య భార్య లేకపోవడం గమనించి. ఆమె గురించి కుమార్తె ను అడగగా చెప్పా పెట్టకుండా ఎక్కడికో వెళ్లిపోయిందని తెలపడంతో. కొమరయ్య భార్య భారతి ఆచూకీ కోసం ప్రయత్నాలు చేసినా ఆచూకీ లభించలేదు. ఆమె ఇంట్లో నుండి వెళ్ళే ముందు ఇంటిలోని 10,000 రూపాయల నగదును తీసుకువెళ్లిందని పోలీసులకు తెలియజేశారు. తన భార్య ఆచూకీ కనుక్కొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు నార్సింగి పోలీసులను అభ్యర్థించారు.

## చెరువులను, కుంటలను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : హైడ్రా కమీషనర్ రంగనాథ్





తుర్కయంజాల్,మేజర్ న్యూస్,( జులై 09) :ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో చెరువులను కబ్జా చేస్తే సహించేది లేదని, వారు ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, చెరువులను, కుంటలను పరిరక్షిస్తామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ అన్నారు.బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డితో కలిసి తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు, ఇంజాపూర్ లో చెరువులను కుంటలను,నాలలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటి నుంచి పెద్దఅంబర్ పేట్ వరకు ఆక్రమణకు గురైన 7.5 కి.మీ నాలా నెట్ వర్క్ ను డ్రోన్ ద్వారా గుర్తించి, మోడల్ కేసుగా తీసుకుని నాలా ఆక్రమణలను గురైన ప్రాంతలను తొలగిస్తామని, నాలాను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.నాలాలను కబ్జా చేసి అక్రమంగా వ్యాపార సముదాయాలు నిర్మించిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొర్రూరు లో గత ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిగా ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉండడంతో గతంలో కురిసిన వర్షాలకు ఇండ్లు మొత్తం నీటిలో ఉన్నాయని, హైడ్రా ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియపరచి వారి సూచన మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.నాలలపై అక్రమంగా నిర్మించిన వ్యాపార సముదాయాలను కూల్చివేసి, నిబంధన ప్రకారంగా పూడికతీత కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి, మాసబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేసి కార్మిక హక్కులను కాపాడాలి




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 09) : కార్మికులను బానిసలుగా చేసి బలిచ్చేందుకే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని, వెంటనే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి, ఓరుగంటి యాదయ్య, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు.బుధవారం జరిగిన కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా తుర్కయంజాల్ చౌరస్తా సాగర్ హైవేపై ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య, పగడాల యాదయ్య మాట్లాడుతూ మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలన్నారు. మోడీ విధానాల వలన కార్మికులకు భద్రత లేకుండా పోతుందని అన్నారు.కార్మికుల 8 గంటల నుండి 12 (పన్నెండు) గంటల పని విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరగడానికి మోడీ ప్రజావ్యతిరేక విధానాలే ప్రధాన కారణమని అన్నారు.దేశంలో నిత్యవసర ధరలు పెద్ద ఎత్తున పెరిగిపోతున్నాయని, కార్మికుల వేతనాలు మరింత దిగజారుతున్నాయని అన్నారు.కార్మికుల కనీస వేతనం 26,000 కు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు రూ. 7,500/- పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు డి.కిషన్,ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు గొరిగే నర్సింహా, శ్రీశైలం గౌడ్, దేవా నాయక్, నాగేశ్వర్, శ్రీకాంత్, కృష్ణయ్య, కురుమూర్తి, రాములు, శ్రీను,ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు గ్రామములో. నేను ఉన్నానని ముందుకు వచ్చిన ఎన్. అర్. ఐ. శ్రీనివాస్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్: ( జూలై:9): జిల్లేడు గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ పొట్టి శ్రీనివాస్ తన తండ్రి కీర్తి శేషులు పొట్టి సత్యాయ్య జ్ఞాపకార్థం గత రెండు సంవత్సరాల క్రితం గ్రామములో తనస్వంత కర్చుల తో పాఠశాలను నిర్మించారు. ప్రభుత్వ ఉపాధ్యాయు ల కొరత ఉన్నందున ఆ పాఠశాలలో ఇద్దరు వాలంటీర్ల ను నూతనంగా నియమించారు. ఆ ఇద్దరికి నెలకు 15000. రూపాయలు ఖర్చు అవుతుంది. శ్రీనివాస్ బరిస్తున్నర నీ ఆ గ్రామ మాజీ సర్పంచ్ మిది గడ్డ బాబు రావు తెలిపారు. మా గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా గ్రామంలోని విధిలైట్లను వేపించారు. ఆలాగే గ్రామంలోని ముఖ్యకుడలిలో పెద్ద స్టాండు లైట్స్ వేపిస్తనని శ్రీనివాస్ హామీఇచ్చారు అని బాబు రావు తెలిపారు. ఎన్ ఆర్ ఐ శ్రీనివాస్ ఈ గ్రామానికి మునుముందు గ్రామానికి ఏ సమస్య వచ్చిన. ఏ కార్యక్రమం చేపట్టిన నేను అందుబాటులో ఉండి చేస్తానని హామీ ఇచ్చారు అని ఆయన తెలిపారు. మాగ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పొట్టి బాల్ చెంద్రయ్యా, వై. ప్రవీణ్, నవీన్ పటేల్, సి. ప్రకాశ్, రఘు పటేల్, మల్లేశ్, ప్రవీణ్, మహేశ్, మల్లేశ్, జాని, నవీన్, శివ, బాల్ రాజు, సత్యం, బాలు, నారాయణ, చెంద్రయా, తదితరులు పాల్గొన్నారు.


## డ్వాక్రా సంఘం ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేయండి

★కేఎల్ఆర్‌కు వినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 09):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గల డ్వాక్రా మహిళ సంఘం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని కోరారు. ఈ మేరకు బుధవారం మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు తుక్కుగూడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేఎల్ఆర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో రెండు వందలకు పైగా డ్వాక్రా మహిళా సంఘాలు ఉన్నాయని,వాటి చుట్టూ ప్రహరీ గోడ లేక సంఘంలోని మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహిళ సంఘం పక్కనే అంగన్ వాడి కేంద్రం, బస్తీ దవఖాన కూడా ఉందని, చుట్టూ ప్రహరీ లేనందున అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని అన్నారు. నిధులు మంజూరు చేయించి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేయాలని కేఎల్ఆర్ ను కోరారు. స్పందించిన కేఎల్ఆర్ సంబంధిత అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సల్ల భద్రమ్మ,మాజీ వార్డ్ మెంబర్ ఆర్ కరుణమ్మ, బాబు, బాలాజీ, ఆర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జి.ఎం. శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన రామక్రిష్ణారెడ్డి



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 9): మణికొండ మున్సిపల్‌లోని నూతనంగా వచ్చిన హెచ్ . ఎం. డబ్ల్యూ. ఎస్ జి.ఎం. శ్రీనివాస్‌రెడ్డిని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రి ష్ణారెడ్డి కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఓటర్ల వివరాలను పరిశీలించాలి

### బూతు లెవన్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ జాతీయ శిక్షణ కార్యక్రమం






వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 09)ః బూత్ లెవెల్ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను పరిశీలించాలని, మార్పులు చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల)సుదీర్ అన్నారు. బుధవారం వికారాబాద్ మండలంలోని మున్సిపాలిటి కార్యాలయం లో ఎలక్షన్ కమిషన్ దేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఫారం 6, 7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. షిఫ్టింగ్, పేరు మార్పిడిలు కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్లక్ష్మీనారాయణ , డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్, బూత్ లెవెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి

★ జిల్లా కలెక్టర్ కు విన్నతి పత్రం అందజేసిన వీఆర్ఏ వారసులు ★ వీఆర్ఏ జేఏసీ జిల్లా అధ్యక్షులు పూజారి శ్రీకాంత్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 09)ః జీవో నెంబర్ 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని గ్రామ పరిపాలన అధికారి నియామకాల్లో వీఆర్ఏ వారసులకు ప్రాధాన్యత కల్పించాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా అధ్యక్షులు పూజారి శ్రీకాంత్ తెలిపారు. బుధవారం వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వంగూరి రాములు పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో వీఆర్ఏ వారసులు,నాయకులు ర్యాలీ తీశారు. కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు విన్నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పే స్కేల్ ,వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిందన్నారు. ఆ హామీలు అమలు చేయాలని వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల సమ్మె పోరాట ఫలితంగా గత ముఖ్యమంత్రి రెవిన్యూ అధికారుల సమక్షంలో వీఆర్ఏ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి జీవో నెంబర్ 81,85ని విడుదల చేశారని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సానుకూలంగా స్పందిస్తూ వీఆర్ఏ వారసుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని అన్నారు.నిరసనలో వీఆర్ఏ వారసులకు ప్రజా సంఘాలు మద్దతుగా నిలిచాయి. వీఆర్ఏ జేఏసీ దారుర్ మండల అధ్యక్షులు సంగమేష్, మర్పల్లి అధ్యక్షులు సంగమేశ్వర్, వికారాబాద్ మండలం అధ్యక్షులు బండకింది శ్రీనివాస్,యాలాల మండల అధ్యక్షుడు నర్సింహులు, పెద్దేముల్ మండల అధ్యక్షుడు జనార్దన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 6 నెలల గర్భిణికి అబార్షన్...

**మొదటిపేజీ తరువాయి...** 6 నెలల గర్భంలో కవల పిల్లలును అబార్షన్ చేశారని ఆందోళన చేపట్టారు . డాక్టర్ తో,ఆస్పత్రి యాజమాన్యంతో తీవ్ర వాగ్వాదానికి దిగారు. గర్భిణీ మహిళకు నొప్పులు వచ్చాయని తల్లి కి ప్రమాదం జరిగే అవకాశం ఉందని గర్భిణీ తల్లిదండ్రులకు చెప్పిన తర్వాతే తప్పనిసరి పరిస్థితుల్లో అబార్షన్ చేయాల్సి వచ్చిందని డాక్టర్ వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసింది. అప్పటికి ఆందోళన కారులు వినకుండా హాస్పిటల్ ముందు బైటాయించి జిల్లా వైద్యాధికారి, కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు. ఆస్పత్రిని వెంటనే సీజ్ చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారిని సముదాయించే ప్రయత్నం చేసిన వారు వినకపోవడంతో వివాదం ముదురుతోందని భావించి డాక్టర్ నవతను,ఆస్పత్రి యాజమాన్యాన్ని పిఎస్ కు తరలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కోపోద్రిక్తురాలైన ఓ మహిళ డాక్టర్ పై దాడికి యత్నించారు. అబార్షన్ వివాదం పిఎస్ కు చేరింది. సదరు గర్భిణీ మహిళ భర్త నెల రోజుల క్రితం ఓ ప్రమాదంలో గాయపడి పది రోజుల క్రితం మృతి చెందాడు. అప్పటికే గర్భిణీ గా ఉన్న మహిళ తన తల్లి సంరక్షణలో విజేత ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటుంది. ఈ క్రమంలో మహిళకు భర్త తరపు బంధువులను సంప్రదించకుండా గర్భిణీ తల్లి మాట విని డబ్బులు తీసుకొని డాక్టర్ అబార్షన్ చేసిందని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. ఈ ఘటన పై గర్భిణీ అత్త విస్లావత్ మానెమ్మ పరిగి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్, మేజర్ న్యూస్ (జులై 09)ః జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. రిజిస్టర్ల ను పరిశీలించి సంతకాలు చేశారు.తహసిల్దార్ కార్యాలయం లో పూర్తి అయిన మరమ్మత్తు పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. కలెక్టర్ గారితో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తహసిల్దార్ లక్ష్మినారాయణ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ హాలి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రారంభం

### అదనపు కలెక్టర్ రాధికా గుప్తా జెండా ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జూలై 9):తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమాలకు జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా జెండా ఊపి ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం, ఇతర అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని తెలిపారు. కళాకారుల ప్రదర్శనల ద్వారా ప్రభుత్వ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, వ్యవస్థాపక అధికారి రామ్మోహన్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం పాల్గొన్నారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటలు, నాటికలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఇందిరా మహిళా శక్తి పథకంతో పాటు వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఈ ప్రచార కార్యక్రమాలు జూలై 11వ తేదీ వరకు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎరువుల ధరలపై నియంత్రణ అవసరం

### ఎమ్.ఆర్.పి. కంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం : వ్యవసాయ అధికారిణి చంద్రకళ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, ( జూలై 9): రైతులకు ఎరువుల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, ఎమ్.ఆర్.పి. కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ హెచ్చరించారు.

బుధవారం మూసాపేటలో ఎరువుల కంపెనీలు, హెూల్‌సేల్ డీలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో యూరియా, డీఏపీ వంటి ఎరువులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎఫ్‌సిఒ %-% 1985 నిబంధనల ప్రకారం ప్రతి డీలరు తాను చేసే విక్రయాలను రోజూ వ్యవసాయ శాఖకు తెలియజేయాలని, ధరల పట్టికను స్పష్టంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమావేశంలో ఎస్‌పిఐసి, ఎన్ఎఫ్ఎల్, సీఐఎల్, ఐపీఎల్, ఎన్బీసీఎల్, కృభ్కో సంస్థల విక్రయాధికారులు, ఏ.ఎస్. మూసాని, మూసాని ట్రేడింగ్, ఆసియన్ ట్రేడింగ్ కంపెనీ, బావా, సోమని హెూల్‌సేల్ డీలర్లు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్




వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 09)ః ఇందిరా మహిళా శక్తి సంబరాలు చేయుటలో భాగంగా వికారాబాద్ పట్టణ మహిళా సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనరు జాకీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... గత సంవత్సరపు కాలం పాటు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ది పొంది, ఆర్థికంగా పరిపుష్టి అయినటువంటి స్వయం సహాయక సంఘ మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఎస్. ఎల్. ఎఫ్ యందు ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకోవాలని స్వయం సహాయక సంఘాలకు వడ్డీ ని మహిళా సంఘాల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఇంకనూ వార్డుల్లో ఉన్న అర్హత కలిగిన వ్యాపారానుభవం ఉన్న మహిళా మణులు లందరికి ఇందిరా మహిళా శక్తి ద్వారా లబ్ది పొందాలని తెలిపారు. దీనితో పాటు వార్డుల్లో/సమాఖ్య లో సమావేశాలు నిర్వహించి, గత సంవత్సర కాలం పాటు కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి పథకం సంబరాలు జరుపుకోవాలని మరియు ఈ పథకం పట్టణంలో గల మహిళలందరికీ తెలిసేలా సంబధిత సమాఖ్య రిసోర్స్ పర్సన్లు మరియు అధ్యక్షురాలు, పట్టణ పదాదికారులకు సూచించారు. ఈ సమావేశములో టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీ.ఎం.వెంకటేష్, కమ్యూనిటి ఆర్గనైజర్‌యు. సరిత, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు విజయ లక్ష్మి, మిగతా పట్టణ సమాఖ్య పధాధికారులు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

## –సీపీఐ, ఏఐటీయూసీ, సీఐటీయూ డిమాండ్







చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 9) ఃకేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. అఖిల భారత సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సీపీఐ, సీఐటీయూ ఆధ్వర్యంలో చేవెళ్లలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై, రైతులపై అనేక దాడులు జరుగుతున్నాయన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారుల వర్గాలకు కొమ్ముకాస్తూ నాలుగు కోడ్‌లు చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. 29 రకాల చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్స్ కోడ్‌ను తీసుకొచ్చారని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాడులాంటిదన్నారు. లేబర్ కోడ్స్ అమలైతే 8గంటల పని విధానం పోతుందని, కార్మికులు ప్రశ్నించేతత్వాన్ని కోల్పోతాడని ఆవేధన వ్యక్తం చేశారు. జీతాలు, సమ్మె చేసే హక్కులు కోల్పోయి బానిసత్వంలోకి నెట్టబడుతారన్నారు. బీజేపీ ప్రభుత్వం బడా కార్పోరేటర్లకు, అదాని, అంబనీ కోసమే లేబర్ కోడ్ తీసుకొచ్చారన్నారు. వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేసి 29కార్మిక చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, సుభాన్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య,నాయకులు మంజుల, మీనాక్షి, మక్బుల్, శ్రీశైలం, రత్నం, మల్లేష్, ప్రభుదాస్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఉమరాణి, స్వప్న, అంగన్‌వాడీ టీచర్లు, పార్టీ నాయకులు, కార్మికులు తదితరులు ఉన్నారు.

# కేజిబివి పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

## పులుసుమామిడి మాజీ సర్పంచ్ షరీఫాజాంగీర్



కొందర్గు, మేజర్ న్యూస్ ( జూలై 09) : కేజిబివి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని పులుసుమామిడి మాజీ సర్పంచ్ షరీఫాబేగం జాంగీర్ అన్నారు. బుదవారం కొందుర్గు మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామ పంచాయితి పరిధిలోని కేజిబివి పాఠశాలలో రేకుల షెడ్ నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కేకే కృష్ణ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాలికలు ఉన్నత చదువులు చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకరావాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారి నిస్సి మాట్లాడుతూ...దాతల సహకారం ఎంతో గొప్పదని అన్నారు. అదేవిధంగా దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజిబివి పాఠశాల యజమాన్యం, నాయకులు పాల్గోన్నారు.

# జాతీయతను పొంపెందించే విద్యార్థి సంస్థ ఏబీవీపీ : అడ్వకేట్ జటావత్ లక్ష్మణ్




కందుకూరు, మేజర్‌న్యూస్(జూలై 09): జ్ఞానం, శీలం, ఏకాగ్రత అనే సిద్ధాంతాలతో జాతీయతను పెంపొందిస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడే విద్యార్థి సంస్థ అఖిలభారత విద్యార్థి పరిషత్ అని జటావత్ లక్ష్మణ్ అన్నారు. ఏబీవీపీ 77 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కందుకూరు మండల కేంద్రం శ్రీశైలం జాతీయ రహదారిపై ఏబీవీపీ నగర కార్యదర్శి డిల్లీ బాను ప్రసాద్ జెండావిష్కరణ చేశారు.ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..... దేశంలో విద్యాభ్యాస సమయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎల్లప్పుడు స్పందిస్తు మేమున్నాని విద్యార్థులకు భరోసకల్పిస్తున్నారని అన్నారు. నేను నాదేశం అనే నినాదంతో విద్యార్థులలో దేశభక్తి కలిగించి యువతను ఏకం చేస్తుందన్నారు.సామాన్య విద్యార్థులను రాబోయే తరాలకు నాయకులుగా మలుస్తున్నామని, విద్యారంగ సంస్థలపై నిత్యం పోరాడుతూ , లాటీలకు, తూటాలకు భయపడకుండ, దేశమంతట విస్తరించి , దేశభక్తిని పొంపొదించే కార్యక్రమాలు చేపడుతూ... దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా పేరుగాంచిందని అన్నారు.1949 , జూలై 9న డిల్లీలో ప్రారంభమై నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందున్న విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని కొనియాడారు. నాది, నేను అనుకుండా మనది అనే భావంతో ఏబీవీపీ సోదరభావం కలిగిస్తుందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందుటుందన్నారు. జాతీయ భావం కలిగిన విద్యార్థి సంస్థలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరపట్నం జల్లా హస్టల్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్, మండల జాయింట్ సెక్రటరీ అమరేందర్,కార్యకర్తలు వినయ్ కుమార్, పూర్వపు ఏబీవీపీ కార్యకర్తలు నిమ్మ అంజిరెడ్డి,డిల్లీ అనిల్ ముదిరాజ్, తిక్కల మణికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఐఎన్ టియూసీ జనరల్ సెక్రటరీగా రెడ్డిగళ్ళ అజయ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 09):స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సామ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గ ఐఎన్ టియుసి జనరల్ సెక్రటరీగా సర్దార్ నగర్ గ్రామానికి చెందిన రెడ్డి గళ్ళ అజయ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆయనకు నియమాక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, మహేశ్వరం ఐఎన్ టియుసి అధ్యక్షులు నడికుడ శివ, జల్ పల్లి మున్సిపల్ ఐఎన్ టియుసి అధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ ఐఎన్ టియుసి అధ్యక్షులు హేరాల్డ్ రాజ్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లవల్ల కార్మికుల హక్కులకు భంగం

## సార్వత్రిక సమ్మెకు టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకుల మద్దతు




ఆమనగల్లు, , (జూలై 09) : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 పారిశ్రామిక సంబంధ నాలుగు లేబర్ కోడ్ లవల్ల కార్మిక వర్గం హక్కులు ప్రమాదంలో పడతాయని ఈ కొత్త చట్టాల ప్రకారం కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేయడానికి అనేక ఆటంకాలు ఏర్పడతాయని సిఐటియు రాష్ట్ర నాయకుడు రామ్మోహన్ చెప్పారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఆమనగల్ మండల కేంద్రంలో హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై కార్మిక హక్కుల సాధన కోసం కార్మికులు కర్షకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజీవ్ గాంధీ కూడలి వద్ద కార్మికులు, కర్షకులు ప్రజాసంఘాలు ,జర్నలిస్టుల యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని పలువురు ఆరోపించారు. 8 గంటల పని దినాన్ని ఎత్తేసి 10 గంటల పని దినాన్ని అమలు చేయాలని దొడ్డి దారిన ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయనీ ఆయన ఆరోపించారు. అదేవిధంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు చేపట్టిన ఆందోళనకు, ఆమనగల్లు బ్లాక్ స్థాయి టియు డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు శంకర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య, సిపిఎం ఏరియా కన్వీనర్ శివశంకర్, సిఐటియు నాయకులు పెంటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు సురేందర్ , యాదయ్య,జహంగీర్, కృష్ణయ్య , మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు పద్మ, గోజి, ఎల్లమ్మ, అలివేలు, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు పాండు, లక్ష్మణ్, శ్రీను, మున్సిపల్ కార్మికుల సంఘం నాయకురాలు హంసమ్మ, రవి, రాములు, సుధాకర్, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 09): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దిల్సుఖ్నగర్ జిల్లా బాలాపూర్ నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని బాలాపూర్ చౌరస్తా వద్ద ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామావత్ సతీష్ మాట్లాడుతూ... సమాజంలో యువతకు జాతీయ భావాన్ని నింపుతూ, గత 76 సంవత్సరాలుగా విద్యారంగ సమస్యల పట్ల స్థానిక సమస్యల పట్ల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరంగా ఉద్యమిస్తుందని అన్నారు. విద్యార్థి పరిషత్ కేవలం ధర్నాలు రాస్తా రోకోలు ఆందోళనలే కాకుండా సమాజంలో ఎన్నో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. విద్యార్థి పరిషత్ జ్ఞానం శీలం ఏకతా అనే మూడు జాతీయ బావా సిద్ధాంతాలతో పనిచేస్తుందని అన్నారు. 1975లో భారత ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించినప్పటికీ విద్యార్థి పరిషత్ కార్యకర్తలకు కేసులకు భయపడకుండా రోజులపాటుగా జైలు జీవితాలు గడిపినటువంటి కార్యకర్తలు ఎందరో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నీరాజ్, యువరాజ్, శివ సంఘం మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 09)ః జిల్లాలో ఉండే ప్రతి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు త్రాగు నీరు, టాయిలెట్స్, లైట్స్, ఫ్యాన్‌లు, పెయిన్టింగ్ తప్పనిసరిగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలు నుండి ఎంపిడిఓలు మరియు కళాశాల ప్రిన్సిపాల్స్ కు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఉండే ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండే మేజర్, మైనర్ రిపేర్ పనులపై ద్రుష్టి పెట్టాలని, పనులు ప్రారంభించి పూర్తి చేయాలనీ అన్నారు. ప్రతి కళాశాలలో విద్యార్థులకు అవసరమయ్యే త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ రిపేర్ పనులు, లైట్స్, ఫ్యాన్లు తప్పనిసరిగా పెట్టించాలన్నారు. ప్రతి కళాశాల వారీగామీరు. ఇచ్చిన అంచనా ప్రకారం నిధులు మంజూరు చేస్తామన్నారు. పనులపై ద్రుష్టి సారించి ఆగస్టు నెల చివరి నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. మేజర్, మైనర్ రిపేర్ పనులకు ముందు తర్వాత ఫోటోలు తప్పనిసరిగా పంపించాలన్నారు. ఈ సందర్భంగా అన్ని మండలాల వారిగా ఏంపిడిఓలు, ప్రిన్సిపాల్స్‌తో కళాశాలలలో ఉండే సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఐఓ శంకర్ నాయక్ తదితరలు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు ఊపు - సిఐటియు ఆధ్వర్యంలో దమ్మాయిగూడలో భారీ ర్యాలీ

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్న డిమాండ్ - కార్మికుల హక్కుల కోసం మానవహారం

కీసర,మేజర్ న్యూస్, (జూలై 9): సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం నుండి దుబాయ్ బిల్డింగ్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ డిమాండ్లపై నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ నాయకుడు బంగారు నర్సింగరావు మాట్లాడుతూ%-% కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి ఇస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులు కాపాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు 5వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్ మాట్లాడుతూ%-% "కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు హరించేందుకు చూస్తున్నారు. వీటిని కాపాడుకోవడానికి నిరంతర పోరాటం అవసరం" అని హితవు పలికారు.జవహర్‌నగర్ సిపిఎం నాయకులు శివన్నారాయణ, బాలు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎడ్ల రాములు, సిహెచ్. కృష్ణ, కే. రవి, డి. కృష్ణ, వి. మల్లేష్, హెచ్. బాలమ్మ, ఈ. బాలేష్, ఎం. లింగమని, ఎం. కిష్టమ్మ, ఎం. రాములమ్మ, జి. లక్ష్మి, జి. వెంకటేశ్, బి. వెంకటేశ్, కే. రాజు, బి. సాయికుమార్, యం. బాబు, రాజేశ్వరి, ఎన్. శారద, కే. అశ్విని, ఈ. దేవేందర్, సిహెచ్. మహేష్, ఏ. భారతి, కే. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.మొత్తంగా 120 మంది మున్సిపల్ కార్మికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.




# బాలల హక్కుల సంరక్షణ ప్రధాన బాధ్యత : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 09)ః "పిల్లల హక్కులను కాపాడటం, బాలల హక్కుల సంరక్షణ ప్రధాన బాధ్యత" అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లాలో తహసిల్దార్లు సబ్ సెంటర్లు, సబ్ స్టేషన్ లకు సరిపడా భూములను గుర్తించాలన్నారు. ప్రతి బుధవారము శుక్రవారము మండలానికి సంబంధించిన స్పెషల్ అధికారులు (ఎంఆర్ఓ, ఎంపిడిఓ, పిఎస్)లు పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయాలన్నారు. మండలాలలో చెంచు కుటుంబాలు ఉన్నట్లయి తే స్థానిక ప్రజా ప్రతినిదులతో మాట్లాడి ప్రతి ఇంటికి 80 చదరపు గజాలు భూమిని కేటాయించుటకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. రెవెన్యు సదస్సులలో వచ్చిన దరకస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజెక్ట్ చేయరాదని, ఇకేవైసి చేస్తే, ఏంఆర్ఓ లాగిన్‌లో వెళ్తుందని అన్నారు. ఎన్ని వచ్చాయి ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు. మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారము కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలు నుండి అన్ని మండలాల ఎంపిడిఓలు మరియు తహసిల్దార్లకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. బాల కార్మిక నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు,బాలలు దేశ భవిష్యత్తు, వారి బాల్యాన్ని కాపాడటమే సమాజం యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. భారతదేశం బాల కార్మికుల సంరక్షణకు మరియు వారి హక్కుల పరిరక్షణకు స్పష్టమైన చట్టాలను అమలు చేస్తోందన్నారు. 14 సంవత్సరాల లోపల ఉన్న పిల్లలను ఎలాంటి వృత్తులలో నియమించడం నేరంగా పరిగణించబడుతుందని, 14 సంవత్సరాలలోపు పిల్లలను ఏ విధమైన వాణిజ్యరంగాల్లోనైనా పనిచేయించడం నిషిద్ధమన్నారు. అంతేకాకుండా, 14?18 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలను కూడా ప్రమాదకరమైన వృత్తులలో పెట్టడం నేరం. ఈ చట్టం ఉల్లంఘనకు సంబంధించి జైలుశిక్ష, జరిమానాలు వంటి కఠినమైన శిక్షలను విధించే నిబంధనలు ఉంటాయన్నారు. బాల కార్మిక నియంత్రణ నిషేద చట్టం 1986 మరియు సవరణ 20 16 చట్టం ను కటినంగా అమలు చేయాలనీ అధికారులకు సూచించారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు, సమగ్ర అవగాహన కార్యక్రమాలు, స్కూళ్లలో ప్రచారాలు, గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. . జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ యాదయ్య బాల కార్మిక చట్టం , మరియు గ్రామా స్తా యి లో ఇన్స్పెక్టర్ల యొక్క విదుల గురించి పి పి టి ద్వార వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి డబ్ల్యు ఓ కృష్ణ వేణి , డి ఇ ఓ రేణుకా దేవి, డి పి ఓ జయసుధ, డిసిపిఓ శ్రీకాంత్ తదితరలు ఉన్నారు.

# పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ ఐడి కార్డులు పంపిణీ చేసిన పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి

దోమ, మేజర్ న్యూస్ (జులై 09)ః దోమ మండలపరిధిలోని గుముడల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై,బెల్ట్ ఐడెంటి కార్డులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నంత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకట్, సర్వేశ్వర్ రెడ్డి,కేశవులు ఎల్ ఎఫ్ ఎల్, ఎచ్ ఎం వెంకట్ రెడ్డి, రఘు సింగ్ సిఆర్పి, గ్రామ పెద్దలు, యువకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గాంధీ కాలనీలో గీతా పారాయణం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 09)ః హిందూ ధర్మ పరిరక్షణార్థం గీత ప్రచార విశృతికై గీతావాహిని బృందం ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా ఆషాడ మాసంలో భగవద్గీత పారాయణం జరుపుతున్నట్లు అనంతగిరి (వికారాబాద్) జిల్లా గీత వాహిని బృందం తెలిపారు. బుధవారం పట్టణంలోని 28వ వార్డు గాంధీ కాలనీలో గీతా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో గీతావాహిని బృందం పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చేయూత



పూడూర్ మెజర్ న్యూస్ (జూలై 09)ః విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కాటం రామచంద్రయ్య పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని కేరవెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ లు,పెన్నులు,పెన్సిల్లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఉపాధ్యాయులను కోరారు .విద్యార్థులు గందరగోళం,ఆటంకాలకు గురి కాకుండా ఏకాగ్రతతో చదువుకోవాలని సూచించారు. గురువులను తల్లిదండ్రులను గౌరవించాలని అన్నారు.పాఠశాలకు తన వంతు సహాయంగా ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు సంతోష్ మాట్లాడుతూ..ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత నిధులతో నోటు బుక్కులు,పెన్నులు,పెన్సిల్ అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు.వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీం,మోయిన్,విజయ్ కుమార్,మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి,ఐకెపి రామచంద్రయ్య,మల్లేష్,రాజు, ఖద్దు,నర్సింలు ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహులు విద్యార్థిని విద్యార్థులకు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు ప్రభుత్వ పథకాలు

## కళాజాత బృందంతో జోరుగా ప్రచారం




పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 09)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కళాజాత బృందంతో ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు మేనేజర్ నర్సింలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మేడిపల్లి కలాన్ గ్రామంలో మహిళా సంబరాల్లో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు కళాజాత బృందం చేత ఆటపాటలతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు.బ్యాంకు రుణాలు, టైలరింగ్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు,క్యాంటీన్లు, బస్సు కొనుగోలు,పెట్రోల్ బంకుల ఏర్పాటు కొరకు మహిళలకు అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ బంద్ అయ్యా సీసీలు శేఖర్ రెడ్డి గ్రామ అసిస్టెంట్లు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు- చౌదరి గూడెం మండలానికి డీ ఎం ఎఫ్ టీ ద్వారా 37. లక్ష ల నిధులు మంజూరు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:9): షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ఈ రోజు మన మండలానికి 17. లక్ష ల నిధులు మంజూరు చేసినందుకు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా మునుముందు మన ఎమ్మెల్యే శంకర్ ఈ మండలానికి ఎన్నో పథకాల ద్వారా నిధులు మంజూరు చేయించి నియోజక వర్గం లో నే ఆదర్శ మండలము గా చేస్తానని హామీ ఇచ్చారు అని ఆయన అన్నారు.

## బోనాల పండుగ కు తగు ఏర్పాట్లను చేయాలి : పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (జూలై 09) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బోనాల పండుగ కు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి కమిషనర్ శరత్ చంద్ర ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూలపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో బోనాల పండుగ ను సంతోషంగా జరుపుకునే విధంగా మౌలిక వసతులను కల్పించాలని కమిషనర్ కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా కమిషనర్ ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ ఆపరేషన్ పరిధిలోని దేవాలయాలను మున్సిపల్ అధికారులతో తగు ఏర్పాట్లను చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ , మాజీ ఎంపిటిసి భోగాల శ్రీనివాస్ , ఎస్ .శంకర్ ,కట్ట విష్ణు, శ్రీనివాస్ ముదిరాజ్,. లక్ష్మణ్ , రాంప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 09) : ఆమనగల్లు పట్టణంలో గురువారం ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవా వేడుకలను ఆ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు కళాశాలలకు, చెందిన విద్యార్థినీ ,విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం నగర కార్యదర్శి శివ ఏబీవీపీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో లండం మల్లేష్, గోరటి భరత్, కోట్ర సురేష్, గోపి,గిరి ,నరేష్, చెన్నంశెట్టి మల్లేష్, అంజి, సుమన్ నాయక్, సురేష్ నాయక్, శివ చారి, తరుణ్ రాథోడ్, సునీల్, అనిల్, పూర్వ నాయకులు హిందూ శ్రీశైలం, ఉప్పుల నరసింహ పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 09):బోనాల పండుగ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్ కాలనీ కండప్ప ఆలయ సమీపంలో రహదారులపై పేరుకుపోయిన మట్టిని, పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బంది తొలగించడంపై శ్రీరామ కాలనీ బిజెపి కార్యకర్త షేర్సింగ్ యోగి, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాలనీలో గుంతల మయమైన రోడ్లకు మొరం మట్టి వేయాలని కోరారు.

## గ్రీన్ ఫార్మాసిటీ భూనిర్వాసితులకు డ్రా ద్వారా ప్లాట్ల పంపిణీ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై09): గ్రీన్ ఫార్మాసిటీ భూ నిర్వాసితులకు మూడవ రోజు డ్రా పక్రియ ద్వారా ప్లాట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మీర్‌ఖాన్ పేట్ ఫార్మాసిటీ లేఔట్‌లో 181 గజాల ప్లాట్లను సంబంధించి లాటరీ పద్ధతిని డ్రా ద్వారా నిర్వహించారు. 581 మందికి గాను, 340 మంది రైతుల మాత్రమే పాల్గొన్నారు. 241 మంది రైతులు గర్హాజరు అయ్యారు.

★నేడు అన్ని గ్రామాలకు సంబంధించి 242 గజాల నుండి 302 గజాల వరకు డ్రా పక్రియ ఉంటుందని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8 గంటలకు 242 గజాలు, మధ్నాహ్నం 12 గంటలకు 302 గజాలకు సంబంధించి డ్రా నిర్వహించడం జరుగుతుందని, లబ్దిదారులు సకాలంలో డ్రా తీసే ప్రాంతానికి చేరుకోవాలని ఆర్డీవో తెలిపారు.

## విజయవంతమైన సార్వత్రిక సమ్మె



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 09): కార్మికల చట్టాలను రద్దు చేయాలని కార్మిక, ప్రజా సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైనట్లు సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ తెలిపారు. బుధవారం కందుకూరు మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఉపాధిహామీ కూలీలు, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున్న ర్యాలీ నిర్వహించి శ్రీశైలం జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోడి అవలంభిస్తున్న కార్మిక చట్టాలు కార్మికులకు గుది బండలా అయ్యాయని అన్నారు. 29 కార్మిక చట్టాలను పటిష్టం చేయాలని, 26 వేల వేతనం అందించాలని, ఈఎస్ఐ,ఫీఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరేర్చాలని, తెచ్చిన 282 జీవోను రద్దు చేయాలన్నారు. 8 గంటలకు బదులు 10 గంటలు పని చేయాలనే చట్టాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలన్నారు. కార్యక్రంలో రాధిక, యశోద, షాజహాన్,శైలజ, సరస్వతి,సుశీల, భాగ్యలక్ష్మి, శ్రీలత, ప్రేమలమ్మ శ్రీనివాస్, ప్రభావతి,బాలమణి, యాయ్య, రాములు జంగయ్య, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 09): కేశంపేట మండలం చౌలపల్లిలో మంగళవారం రాత్రి కుక్కల దాడిలో 25 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గ్రామానికి చెందిన ఎలిగపల్లి కృష్ణయ్యకు చెందిన గొర్రెలను తన వ్యవసాయ పొలంలోని దొడ్డిలో ఉంచాడు. అర్ధరాత్రి సమయంలో కుక్కల గుంపు దొడ్డిలోని గొర్రెలపై దాడి చేసి చంపాయి. కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 2 లక్షలకు పైగా ఉంటుందని రైతు కృష్ణయ్య రోదిస్తూ తెలిపారు. నష్టపోయిన రైతు కృష్ణయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కేశంపేటకు డిఎంఎఫ్‌టి నిధులు మంజూరు

కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 09): కేశంపేట మండలానికి డిఎంఎఫ్‌టి (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్) నిధులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్ తెలిపారు. మండల కేంద్రంలోని దివ్యాంగుల పునరావాస కేంద్ర నిర్మాణానికి 20 లక్షలు, నిర్దవెల్లిలో సిసి రోడ్ల నిర్మాణానికి 13.30 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాడేది ఏబీవీపీ

### -ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 9) ःవిద్యార్థుల సమస్యలపైఏబీవీపీ అనునిత్యం పోరాటం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్, నగర అధ్యక్షులు శ్రీశైలం అన్నారు. ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో 77వ జాతీయ విద్యార్థి దినోత్సవం చేవెళ్ల పట్టణంలో బుధవారం ఏబీవీపీ కార్యకర్తలు జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...1949 జూలై 9న డిల్లీ యూనివర్సిటీలో 4 విద్యార్థులతో ఏబీవీపీ మొదలైందని, దేశవ్యాప్తంగా విస్తరించి ప్రపంచలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందన్నారు. ఏబీవీపీ జాతీయవాధ భావాలతో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఏబీవీపీ దేశంలోనే అతిపెద్ద ఎక్కువ సభ్యత్వంతో పని చేస్తుందని, ఉద్యమాలతోపాటు మరెన్నో సేవ కార్యక్రమంలో ముందుంటుందన్నారు. అడుగడుగున విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేస్తూ దేశం కోసం పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను జాతీయవాదులుగా తయారు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నితీష్, ఏబీవీపీ సభ్యులు అనిల్, ఆకాశ్, వెంకటేశ్, రాజేశ్, రాహుల్, ఆశోక్, నితిన్, సంధ్య, ప్రవళిక, శిరీష, శ్రావణి, పావణి, కవిత తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు దాత సహకారంతో నీటి సరఫరా

### -దాత శేఖర్‌ను అభినందించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 9) ःచేవెళ్ల మున్సిపాలిటీ దామరిగిద్ద వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నీటి సమస్య ఉండడంతో మానవతదృక్పథంతో ముందుకొచ్చి గ్రామానికి చెందిన దాత ఘనపురం శేఖర్ రూ. 35వేలతో వాటర్ ట్యాంక్ నుంచి పాఠశాలకు ప్రత్యేకంగా పైపులైన్ వేయించి నీటి సరఫరాకు సహకారం అందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు సంగీత మాట్లాడుతూ.... పాఠశాలలో నీటి సమస్య ఉందని తెలుసుకున్న దాత ఘనపురం శేఖర్ మంచి మనస్సుతో స్పందించి నీటి సమస్యను తీర్చేందుకు ముందుకొచ్చారని తెలిపారు. విద్యార్థుల అవసరాలను తీర్చిన శేఖర్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకురావాలని సూచించారు.పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలకు చేయూతానందిస్తే ఉన్నతులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఎంఆర్ ఫౌండేషన్ సామాజిక సేవలో ముందుంటుంది

### ఫౌండేషన్ చైర్మన్ మోటి రమేష్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 09):ఎంఆర్ ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుంటుందని ఫౌండేషన్ చైర్మన్ మోటి రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐడెంటి కార్డులను రమేష్, ప్రధానోపాధ్యాయురాలు కవిత చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ... "ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్నా"సహాయం చేయడానికి ఉండాల్సింది డబ్బుకాదు, సాయం చేసే మనస్సు ఉండాలని ఆయన పేర్కొన్నారు. భవిషత్‌లో విద్యార్థుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి కందాడి శ్రీనివాస్, పాముల కృష్ణ, చిందం వినోద్, కందాడి కుమార్, సురేష్, ఎగ్గిడి జగదీశ్వర్,ఎగ్గిడి అనిల్, ఎడ్ల రవి, మార్చ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మంజులతరెడ్డి, లక్ష్మీదేవి, కాంచన జ్యోతి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన ఈటల

### మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ





శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూలై 09) మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం రాత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ నిర్వాసితులు మంగళవారం ఉదయం ఎంపీ నివాసంలో కలిసి తమ సమస్యలను విన్నవించారు. దీంతో తమ ఇండ్ల వద్దకు వచ్చే సమస్యలు తెలుసుకుంటానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం సాయంత్రం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ......

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చిన నాడు సంబరపడ్డారు కానీ , అందరికీ శుభం కలగలేదు. ఇంకా అందరూ ఇక్కడికి రాలేదు, త్రాగునీరు లేక, కరెంటు అందక తీవ్ర అవస్థలు పడుతున్నారని, స్థానికంగా 10% మందికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి,మిగతా 90% బయట వాళ్లకు కేటాయించడం వల్ల అందరూ ఇక్కడికి రాలేదు అని అన్నారు. ఈ బంగ్లాలు ఎక్కి చూస్తే నా ఇల్లు కనిపిస్తుంది అని ఎప్పుడైనా నా దగ్గరికి రావచ్చు అని అన్నారు.ఏ నమ్మకంతో అయితే నా దగ్గర వచ్చారో, సమస్యలు తీర్చే బాధ్యత నాది అని అన్నారు. కాలనీలో కనీస మౌలిక వసతుల సదుపాయాలకు కృషి చేస్తానని నిర్వాసితులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి చంద్రశేఖర్ యాదవ్, హైమారెడ్డి నరసింహారెడ్డి గంగిరెడ్డి వివి రావు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరువతో బీసీ స్మశానవాటికలో బోరు,హ్యాండ్ పంపు ఏర్పాటు

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ నేత రాజ్ కుమార్
- స్మశాన వాటిక పూర్తి అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి



తాండూరు,మేజర్ న్యూస్(జూలై 09):తాండూర్ పోలీస్ స్టేషన్ వెనకాల బీసీ స్మశాన వాటికలో నీటి వసతి కొరకు బోరు మరియు చేతి పంపు ఏర్పాటుకు ప్రత్యేకంగా చొరువ తీసుకొని ఏర్పాటుకు సహకరించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డికి జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి కృతజ్ఞతలు తెలియజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా బీసీ స్మశాన వాటిక అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.అందుకు బీసీ నేత రాజ్ కుమార్ అనేకమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గత రెండు నెలల క్రితం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి రాజ్ కుమార్ మరియు బీసీ సంఘం నాయకులు స్మశాన వాటిక అభివృద్ధికి వినతి పత్రం ఇచ్చారు.అందుకు వారు స్పందించి కొన్ని నిధులు స్మశాన వాటిక అభివృద్ధి కొరకు కేటాయించారు. అదేవిధంగా బోరు వేయించి చేతిపంపు ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేశారు.స్మశాన వాటిక పూర్తి అభివృద్ధి చెందాలంటే దాదాపుగా 65 లక్షల రూపాయలు నిధులు కావాలని అందుకు ఎమ్మెల్యే మరిన్ని నిధులు కేటాయించాలని రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు

# గురుకులాలు తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ : రాధికగుప్తా

### విద్యార్థుల వసతులు, ఆహారం, బోధనపై సమగ్ర సమీక్ష





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (జూలై 9): సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమే గురుకులాల లక్ష్యమని, ప్రభుత్వం అందజేస్తున్న వసతులు ప్రతి విద్యార్థికి పూర్తిగా అందేలా చూడటం అధికారుల బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా తెలిపారు. బుధవారం ఆమె శామీర్‌పేట మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, బోధన అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. “కష్టపడి చదవడం వల్లే మంచి భవిష్యత్తు ఉంటుంది” అని విద్యార్థులకు ఆమె ప్రోత్సాహం అందించారు. మెనుచార్టును పరిశీలించి, ఆహారం నాణ్యతను తనిఖీ చేశారు. వంటగదిని, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి %-

% వంట సామగ్రి నాణ్యత, ఎక్స్‌పైరీ డేట్లపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇంటర్‌లోని గ్రూపులు, విద్యార్థుల సంఖ్య వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా బోధన ఉపకరణాలను ఉపయోగించాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ఆరోగ్య పరిరక్షణపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ అందాయా? విద్యార్థుల అభిప్రాయాలను స్వయంగా తెలుసుకున్నారు.గురుకుల ప్రాంగణం శుభ్రంగా ఉండేలా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆమె శామీర్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కూడా సందర్శించారు.ఈ తనిఖీ సందర్భంగా అదనపు కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాశాఖాధికారిణి ఐ. విజయ కుమారి, బీసీ సంక్షేమ అధికారిణి ఝాన్సీరాణి, ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, గురుకుల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు ఉన్నారు.

## తాండూరులో ధూమ్-ధామ్ గా సాగిన కార్మికుల ర్యాలీ ప్రదర్శన

### సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ



తాండూరు, మేజర్ న్యూస్(జూలై 09):తాండూరు పట్టణంలో బుధవారం నాడు ధూమ్ ధామ్ గా కార్మికుల ప్రదర్శన ర్యాలీ సాగింది. దేశవ్యాప్తంగా సాగిన సమ్మెలో భాగంగా ఇక్కడ కూడా సీఐటీయూ ఆధ్వర్యంలో జోరుహోరుగా సాగింది.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల రక్షణకై నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి అని,29 కార్మిక చట్టాలను పునరుద్ధరించి,కనీసవేతనం ఇరవై ఆరువేల రూపాయలు ఇవ్వాలి అని, తదితర డిమాండ్స్ తో ర్యాలీ ప్రదర్శన చేపట్టారు.ఈ ర్యాలీ పట్టణంలోని దొడ్డి కొమరయ్య పార్క్ నుండి శాంత్ మహల్ చౌరస్తా , భద్రప్ప చౌక్,గాంధీ చౌక్,ఇందిరా చౌక్ మీదిగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుంది అని అన్నారు. కార్పొరేటర్లకు కొమ్ముకస్తుంది అని మండిపడ్డారు .రాజ్యాంగం కల్పించిన హక్కులను కలరాస్తుంది అని అన్నారు.చట్టాలను అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గిస్తుంది అని ఆరోపించారు.తమ హక్కుల సాధన కోసం కార్మికులు ముందుకు రావాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మల్కాయ్య,కార్మిక నేతలు కృష్ణ,అంబరప్ప,నర్సిములు, షబీర్,బాలమణి,రాజేశ్వరి,భారతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు లో ఘనంగా సాయి నాథుని శోబా యాత్ర

### మర్మోగిన సాయి నామస్మరణ



తాండూరు, మేజర్ న్యూస్(జూలై 09):తాండూరు పట్టణంలో బుధవారం నాడు సాయి నాథుని శో బా యాత్ర ఘనంగా నిర్వహించారు. సాయి నాథుని నామ స్మరణ తో పట్టణంలోని ప్రధాన ప్రాంతాలు మర్మో గిపోయాయి. ప్రతి ఏటా గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని పుర విధుల్లో శోబా యాత్ర నిర్వహించడం ఆనవా యతీగా వస్తుంది. నేడు గురువారం నాడు పట్టణ సమీపంలో కొకట్ రోడ్ మార్గంలో ఉన్న సాయి నాథుని టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు సాయి నాథున్నీ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఉన్న భవాని మాత దేవాలయం నుండి శోబా యాత్ర కదిలింది. ఇక్కడి నుండి ఇందిరా చౌక్, శివాజీ చౌక్, మర్రి చెట్టు కూడలి, గాంధీ చౌక్, భద్రప్ప చౌక్, మార్వాడి బజారు మీదిగా ఊరేగింపు చేశారు. ఊరేగింపు ముందు భక్తులు సాయి బాబా మహిమలు చాటుతూ భజన కీర్తనలు అలా పించారు నేడు గురు పౌర్ణమి సందర్భంగా టెంపుల్ లో భక్తుల సౌకర్యార్థం అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మంచి నాయకున్ని కోల్పోయాం....

### చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



కోటపల్లి, మేజర్ న్యూస్ ( జూలై 09):మండల పరిధిలోని బార్వాద్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు పట్లోళ్ల మహేందర్ రెడ్డి ఇటీవల కరెంటు షాక్ తో మృతి చెందారు. బుధవారం నిర్వహించిన సమస్మరణ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలో ఒక బలమైన నాయకున్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ ఆయనతో మాట్లాడిన హార్డ్ వర్క్ మన బలం అని! 'ప్రపంచం ఏమన్నా, ఎవరు ఎన్ని విమర్శలు చేసినా%% నీ మీద నీకు ఆత్మవిశ్వాసం ఉంటే ఎవరూ నిన్ను ఆపలేరు' అని చెప్పేవారు. నా జీవితంలో ఓ మంచి వ్యక్తిని కోల్పోయిన అనే గుర్తు చేశారు. ఎప్పుడూ నీతోనే ఉంటాను అని ఎన్నో సందర్భాల్లో మాట్లాడేవాడని. నా దృష్టిలో ఆయన ఎప్పుడూ లివింగ్ లెజెండ్. అందరి హృదయాల్లో ఆయన ఉంటారు" అని అన్నారు. ఈ కార్యక్రమం లో... జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు కే మాధవరెడ్డి, సీనియర్ నాయకులు, పి ఎ సి ఎస్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆనంద్, నవీన్ కుమార్, కోటపల్లి మండల బిజెపి అధ్యక్షులు కందూరి శివకుమార్, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వృద్ధ వికలాంగులకు సహాయం



కీసర,మేజర్ న్యూస్,(జూలై 9):మానసిక వృద్ధవికలాంగుల కష్టాలను గుర్తించిన కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రాగుల రమేష్ ముదిరాజ్ వారికి చేతి కర్రలను అందించి తన మానవత్వం చాటుకున్నారు. లుర్దు మాత దివ్య కారిన అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధ వికలాంగులు గత కొంత కాలంగా అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న రాగుల రమేష్ ముదిరాజ్ వారికి కాసింతైన సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు వారికి ధైర్యం కల్పించే దిశగా బుధవారం వికలాంగులకు స్టాండ్లను అందజేశారు. దింతో ఆశ్రమంలో ఉండే వికలాంగులు మరియు అనాథ వృద్ధురాలు ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు తుడుం ఆగమయ్య, ప్రకాష్, కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర సాయిలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# మొక్కలు నాటడమే కాదు.. వాటిని రక్షించాలి

వనమహోత్సవంలో భాగంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 09): వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేసేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండలం చించల్ పెట్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ చేవెళ్ళ శాసన సబ్యులు కాలె యాదయ్యతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో లక్ష్యాల సాధన కోసం నిరంతర పర్యవేక్షణఉంటుందని అన్నారు. సమాజం లో ఉండే నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ కమిటి ల ద్వార ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడము జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఈ సందర్భంగా పరిశీలించారు. పేదలకు సొంత ఇంటిని సమకూర్చాలని ప్రభుత్వం ఆశయంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అలసత్వానికి తావులేకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఇల్లు మంజూరైన లబ్దిదారులు అందరూ తప్పనిసరిగా ఇళ్ళను నిర్మించుకునేలా చూడాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారము భోజనం పెడుతున్నారా, బుక్స్ అందరికి చేరాయా ,స్కూల్ డ్రెస్ లు చేరాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ళ శాసన సబ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ వర్షా కాలం మొదలైనందున వన మహోత్సవం కార్యక్రమమ లో బాగంగా ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని , తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా కలెక్టర్ గారి తో కలిసి పంపిణి చేశారు. అనంతరము అక్నా పూర్, అత్తా పూర్ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దారు బుచ్చయ్య, ఎం పి డి ఓ అనురాధ, ఎ ఏం సి చైర్మెన్ రాం రెడ్డి, స్తానిక ప్రజా ప్రతినిధులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల రద్దు సరికాదు

▶▶ టీడబ్ల్యుజేఎఫ్ నాయకుల డిమాండ్ ▶▶ సార్వత్రిక సమ్మెకు మద్దతు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 09): వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని, కేంద్రం రద్దు చేసిన కార్మిక చట్టాలకు వ్యతిరేఖంగా నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పూర్తి మద్దతు తెలుపుతుందని టీయూడబ్ల్యుజే షాద్‌నగర్ డివిజన్ నాయకులు తెలిపారు. బుధవారం పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణం నుండి ప్రారంభమైన సార్వత్రిక సమ్మె ర్యాలీలో టీయూడబ్ల్యుజేఎఫ్ నాయకులతో పాటు మెయిన్ స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షుడు ఎండి. ఖాజాపాష పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించిన చట్టాన్ని 1955లో అమలులోకి తేవడం జరిగిందని, అదేవిధంగా వేతన చెల్లింపులకు సంబంధించిన చట్టాన్ని 1958లో అమలు చేశారని, అలాంటి చట్టాలను 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం జర్నలిస్టులకు అన్యాయం చేసినట్లేనని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిందని, వారిపై దాడుల నియంత్రణకు ప్రత్యేక చట్టాలు లేవని అన్నారు. జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా మీడియా కమిషన్ ఏర్పాటు చేసి అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీలలో జర్నలిస్టు సంఘాలకు విధిగా ప్రాతినిథ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యుజేఎఫ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్, నరేష్, నాయకులు లక్కాకుల రమేష్, నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్, వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు బీస సాయిబాబ, గిరిజన సంఘం నేత ఈశ్వర్ నాయక్, నాట్కో ఎంప్లాయిస్ యూనియన్ ప్రసిడెంట్ మల్లేష్, నాయకులు జైపాల్ రెడ్డి, గణేష్, మల్లేష్, సత్యం, కోటేశ్వరరావు, శ్రీలత, సుమలత, యాదయ్య, రాధిక, సరిత, లక్ష్మి, అలివేలు, నవనీత, అరుణ, జయమ్మ, చంద్రమౌళి, కురుమయ్య, శ్రీను నాయక్, వెంకటేష్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 11న మాడ్గులకు ముగ్గురు మంత్రుల రాక

- ▶▶ రూ.92కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మంత్రులచే శంఖుస్థాపన
- ▶▶ శంఖుస్థాపన అనంతరం మాడ్గుల వాసవీ ఫంక్షన్‌హాల్లో 220 కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
- ▶▶ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి
- ▶▶ వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 09): మాడ్గుల మండల కేంద్రంలో ఈనెల 11న ఉదయం 9-30 గంటలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 92 కోట్ల రూపాయల నిధులతో చేపట్టే వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ, రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గుల మాజీ ఎంపిపి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి నివాసంలో మండలంలోని మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, మాజీ సర్పంచ్‌లు పులికంటి లక్ష్మయ్య, కాట్ల యాదయ్యగౌడ్, సుద్ధపల్లి మాజీ సర్పంఛ్ గ్యార నర్సింహ్మ, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 12కోట్ల 70లక్షల రూపాయల నిధులతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సంటర్ స్థాయికి పెంచుతూ ఈ యేడాది మార్చి 20న కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించిన నేపధ్యంలో 7కోట్ల 50లక్షల నిధులతో సిహెచ్‌సి భవన నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ శంఖుస్థాపన చేస్తారని, మిగతా నిధులు ఆసుపత్రి వైద్య పరికరాలకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ నుండి ఆకుతోటపల్లి, దొడ్లపహాడ్, అప్పారెడ్డిపల్లి మీదుగా మాడ్గుల ఇందిరా చౌక్ వరకు 45కోట్ల రూపాయల నిధులతో చేపట్టే డబుల్‌రోడ్డు నిర్మాణానికి అదేవిధంగా మాడ్గుల నుండి బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, ఆర్కపల్లి మీదుగా దేవరకొండ రోడ్ వరకు 30కోట్ల రూపాయలతో చేపట్టే డబుల్‌రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇందిరాచౌక్ వద్ద శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. అదేవిధంగా మాడ్గుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం మంజూరుచేసిన 2కోట్ల రూపాయల నిధులతో చేపట్టే అధనపు గదులు, ప్రత్యేక మరమ్మత్తు పనులు, మరో 2కోట్ల రూపాయల నిధులతో చేపట్టే మాడ్గుల గ్రంధాలయ అధనపు భవన నిర్మాణ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు శంఖుస్థాపన చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. అనంతరం మాడ్గుల మడల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 220 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పథకం చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికేందుకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులంతా మండల పరిధిలోని సాగర్ హైవే కొల్కులపల్లి (మధునాపూర్ గేట్) వద్దకు ఉదయం 9గంటలకే చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గులలో 92కోట్ల రూపాయలతో మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలచే వివిధ అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు. ఈ సమావేశంలో అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, అవురుపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర కాలనీలో నూతన పాఠశాల ఏర్పాటుకు శ్రీకారం

ప్రభుత్వ అనుమతులతో స్థల పరిశీలన చేపట్టిన విద్యాశాఖ అధికారులు



కీసర,మేజర్ న్యూస్ (జూలై 9):కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీకి చెందిన రామలింగేశ్వర కాలనీ, కుందన్‌పల్లిలో నూతన ప్రాథమిక పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ క్రమంలో మంగళవారం మరియు బుధవారం రోజుల్లో మండల విద్యాశాఖ అధికారి యం. జమదగ్ని స్థల పరిశీలన నిర్వహించారు.

ఈ విద్యాసంవత్సరం నుంచే బోధన ప్రారంభించాలన్న ఉద్దేశంతో, తాత్కాలిక ఏర్పాట్లకు అనుకూలంగా ఉన్న స్థానిక కమిటీ హాల్‌ను పరిశీలించారు. హాల్ పరిమాణం, వసతులు బోధనకు అనుకూలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కీసర స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రవిచంద్రశేఖర్, సీఆర్పీలు రజనీ, మహేష్, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలు కోర్టు ఆదేశాలు నిర్లక్ష్యం - కరీంగుడ రైతుల ఆవేదన

## హెచ్ఎండీఏ రహదారిలో భారీ షెడ్ - అధికారుల మౌనం, బాధితుల న్యాయపోరాటం



కీసర,మేజర్ న్యూస్, (జూలై 9):హైదరాబాద్ మాస్టర్ ప్లాన్‌లో 100 అడుగుల రహదారిగా పేర్కొన్న భూమిలో అక్రమ నిర్మాణాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కరీంగుడ గ్రామం, రాంపల్లి సర్వే నంబర్ 558లో సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో భారీ షెడ్ నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
ఈ స్థలం హెచ్ఎండీఏ ప్రణాళిక ప్రకారం రహదారి గుండా వెళ్లే భూభాగం. అయినా అది పట్టించుకోకుండా కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్కడ భారీ కంచెలు వేసి నిర్మాణాలను ప్రారంభించారు. రైతులు ఈ అంశంపై జిల్లా కలెక్టర్, హెచ్ఎండీఏ, హైడ్రా, మున్సిపల్ కమిషనర్‌కు పలు మార్లు ఫిర్యాదు చేశారు. స్పందన లేకపోవడంతో కోర్టును ఆశ్రయించగా, నిర్మాణాలను నిలిపివేయాలన్న ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి.

కోర్టు ఆదేశాల అమలుపై అనుమానాలు
కోర్టు తాత్కాలిక ఉత్తర్వులు ఉన్నప్పటికీ, అక్కడ పనులు నిలవలేదు. అధికారుల నిర్లక్ష్యంతో నిర్మాణం నడుస్తుండటం బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తూ నిర్మాణాలకు ఊతమిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

బెదిరింపులకు గురవుతున్నాం %-% రైతులు
అక్రమ నిర్మాణాలపై ప్రశ్నించిన తమను కొంతమంది వ్యక్తులు బెదిరిస్తున్నారని, భూములపై హక్కు తమదేనని చెల్లాచెదురుగా వాదనలు చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని రైతులు వాపోతున్నారు.

రైతుల డిమాండ్లు:
కోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేయాలి
అక్రమ నిర్మాణాలు తక్షణమే ఆపివేయాలి
బెదిరింపులకు పాల్పడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలి
మాస్టర్ ప్లాన్‌లో పేర్కొన్న రహదారి భద్రతకు స్పష్టమైన ప్రకటన వెలువడాలి.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా నిలుస్తుంది...

**- టి యు డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ - ఉమ్మడి శామీర్ పేట్ ప్రింట్ మీడియా నూతన కార్యాలయం ప్రారంభోత్సవం**

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జూలై 09): సమాజంలో సోషల్ మీడియా ప్రభావం ఎంతున్న ప్రింట్ మీడియా విలువ తగ్గలేదని,పత్రికల విలువ శాశ్వతంగా ఎల్లప్పుడూ ఉంటుందని టి యూ డబ్ల్యూ జే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్ రాజు అన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడు క్యాతం రవి ఆధ్వర్యంలో బుధవారం శామీర్ పేట ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా టీ యూ డబ్ల్యూ జే అధ్యక్షులు గడ్డమీది బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి,
మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, శామీర్ పేట సీఐ శ్రీనాథ్, జీనోమ్ వ్యాలీ సీఐ వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి లతో కలిసి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీ యూ డబ్ల్యూ జె జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ... ఉమ్మడి శామీర్ పేట మండల ప్రింట్ మీడియా



ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షులు క్యాతం రవికి, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట మండలం బీఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, శామీర్ పేట డిఐ రాజు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇంటలిజెన్స్ రవీందర్, ఏ ఎం సి డైరెక్టర్ శ్వేత, కాంగ్రెస్ నేత తుంకి రమేష్, రాముడి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ స్వచ్ఛతతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

**-బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేస్తే జరిమానాలు తప్పవు**

**-తడి,పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి**

**-పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు**



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జులై 09):పీర్జాదిగూడ స్వచ్ఛతతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని,పీర్జాదిగూడ నగరపాలక సంస్థ స్వచ్ఛతకు ప్రజలంతా సహకరించాలని నగర కమిషనర్ టిఎస్ విఎన్ త్రిలేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం 100 రోజుల కార్యాచరణలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల స్వచ్ఛ ఆటోలకు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కోరారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేస్తే జరిమానాలు విధిస్తామన్నారు. పర్వతాపూర్ చెరువులోని వ్యర్థాలను జెసిబి మరియు టిప్పర్ సహాయంతో శుభ్రపరిచారు. అనంతరం 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రోడ్డుకిరువైపులా పొదలను శుభ్రపరిచారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీనగర్, చెన్నారెడ్డి ఎన్క్లేవ్‌లో మొక్కలని పంపిణీ చేశారు. సమీకృత వ్యర్థాల పార్కు సందర్శించి అక్కడ జరుగుతున్న పని తీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఇ.ఇ జి. సాయినాథ్ గౌడ్, మేనేజర్లు క్రాంతికుమార్, కిశోర్, ఎస్ఐలు ప్రవీణ్కుమార్, ఇన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి. బాలమురళీకృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి మెడలో నుంచి గుండ్లు దొంగలించిన వ్యక్తులు అరెస్ట్, రిమాండ్ తరలింపు

**వివరాలు వెల్లడించిన మోమిన్ పేట్ సిఐ వెంకటి**



నవాబుపేట,మేజర్ న్యూస్ (జులై 09): వృద్ధురాలి మెడలో నుంచి బంగారు గుండ్లు దొంగిలించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మోమిన్ పేట్ సీఐ జి.వెంకటి తెలిపారు. బుధవారం ఆయన మోమిన్ పేట్ లోని తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. నవాబుపేట మండల పరిధిలోని యత్రాజ్ పల్లి గ్రామ శివారులో గత నెల 26 న ఓ వృద్ధురాలి మెడలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధ తులం విలువ గల 40 గుండ్లను దొంగిలించారు. వృద్ధురాలు ఫిర్యాదు మేరకు నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి దర్యాప్తులో వృద్ధురాలి మెడలో నుంచి గుండ్లు దొంగిలించిన నిందితులను నవాబుపేట పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా వారు నేరాన్ని ఒప్పుకున్నారు. నిందితులు రాజస్థాన్ కు చెందిన సేవారామ్, దీపారంలని ఆయన తెలిపారు. నిందితులను బుధవారం అరెస్టు చేసినట్లు రిమాండ్ కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్, కానిస్టేబుళ్ళు, తదితరులు ఉన్నారు.

# ఫిలిం ఉపయోగిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్



కీసర,మేజర్ న్యూస్, (జూన్ 09: రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఆదేశానుసారం ట్రాఫిక్ జోన్ 1 డిసిపి శ్రీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి జోన్ ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సాధారణ ఇన్ఫోర్స్మెంట్ తో పాటు దశలవారీగా ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలపై అనగా వితౌట్ హెల్మెట్ నెంబర్ ప్లేట్ వైలేషన్స్ హెవీ సౌండ్ సైలెన్సర్ వాడటం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,వితౌట్ డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ లాంటి స్పెషల్ డ్రైవ్ లు నిరంతరం కొనసాగుతాయని జవహర్ నగర్ ట్రాఫిక్ సి ఐ. కే. శివ శంకర్ పేర్కొన్నారు. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా బుధవారం జవహర్ నగర్ ట్రాఫిక్ పిఎస్ పరిధిలో సాకేత్ వద్ద బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఇందులో పట్టుబడ్డ వాహనాల యొక్క విండో గ్లాస్ లకు యూస్ చేస్తున్న బ్లాక్ ఫిల్మ్ తొలగించి అట్టి వాహనదారులపై చలాన్లు విధించడం జరిగింది. అంతేకాకుండా ఇది మళ్లీ కొనసాగితే వారి వాహనాన్ని జప్తు చేసి లైసెన్స్ రద్దు చేయిస్తామని వారికి చెప్పడం జరిగింది. కారును చల్లగా ఉంచడానికి, గోప్యత పాటించడం కొరకు, అధునాతన రూపం కొరకు మరియు సూర్యుడి నుండి వచ్చే యు వి కిరణాలను నిరోధించడానికి వాహనదారులు వారి కారు అద్దాలకు లేతరంగు గల ఫిల్మ్ వాడటం జరుగుతుంది. అయితే మోటారు వాహనాల చట్టం ప్రకారం, కారు కిటికీ అద్దాలపై ఒక నిర్దిష్ట పరిమితికి మించి దృశ్యమానతను తగ్గించే ఏదైనా ఫిల్మ్ లేదా టిన్టింగ్‌ను ఉపయోగించడం చట్టవిరుద్ధం. కారు కిటికీల ముందు వెనుక విండ్‌షీల్డ్‌లకు కనీసం 70% విజిబుల్ లైట్ ట్రాన్స్మిషన్ (వి ఎల్ టి)ని సైడ్ విండోలకు 50% అనుమతించాలని చట్టం నిర్దేశిస్తుంది. అత్యధిక కోటింగ్ కలిగిన బ్లాక్ ఫిలింలు వాడడం వలన దృశ్యమానతకు ఆటంకం కలిగిస్తాయి, దీని వలన వాహనం లోపల ఉన్నవారిని గుర్తించడం చట్ట అమలు సంస్థలకు కష్టమవుతుంది. ఈ పారదర్శకత లేకపోవడం వల్ల నేర కార్యకలాపాలతో సహా దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది. అందువల్ల వాహనదారులు ఈ బ్లాక్ ఫిలింల వాడకం నిరోధించాలి ట్రాఫిక్ నియమాలను పాటించాలి. లేదంటే ట్రాఫిక్ పరంగా మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జవహర్ నగర్ ట్రాఫిక్ సి ఐ, కే. శివ శంకర్ పేర్కొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించాలి

**పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ అమర్ సింగ్**





మేడిపల్లి ,మేజర్ న్యూస్ (జులై 09):ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించాలని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ అమర్ సింగ్ అన్నారు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రామ్ చంద్ కాలనీ పర్వతాపూర్ పరిధిలోని రిధి డెంటల్ క్లినిక్ రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ అమర్ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడిగె కృష్ణ గౌడ్ కేక్ కట్ చేసి ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ....
సమాజానికి వైద్య సేవలందించడంలో డెంటల్ క్లినిక్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. డెంటల్ క్లినిక్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలకు నాణ్యమైన దంత చికిత్సలతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇకపై తరచుగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాసారం మహేష్, మేడిపల్లి హనుమాన్ టెంపుల్ చైర్మన్ రామ్ రెడ్డి, మేడిపల్లి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు చిలుముల అజయ్ రెడ్డి, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.